

ఎంఎల్ఎ శ్రీధర్‌రెడ్డికి వినతి

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి ఎపి జెఎసి అమరావతి నెల్లూరు జిల్లా నాయకులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లు, కార్మికులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ సమస్యలపై చేపట్టిన ఉద్యమ కార్యచరణలో భాగంగా ప్రభుత్వానికి ఉద్యోగుల ఆవేదన చెబుదాం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డికి అసోసియేట్ చైర్మన్ ఈవీఎం శరత్ బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చి ఉద్యోగుల సమస్యలను వివరించారు. శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి ఉద్యోగుల సమస్యల పట్ల చిత్తశుద్ధి లేదని అందువలన సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని శరత్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎపి జెఎసి అమరావతి జిల్లా ఆఫీస్ బేరర్స్ మురళీకష్ణ చైతన్య కిషోర్, ధారా రమణయ్య, బాబురావు శ్రీకాంత్ ,ప్రసాద్, చిన్నయ్య ఉన్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి : ఎస్‌పి

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలో ట్రిఫిక్ నియంత్రణకు ఎస్‌పి కె.తిరుమలేశ్వరరెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. బుధవారం ఎస్‌పి కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాలులో నగర ట్రాఫిక్, పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల నుద్దేశించి ఎస్‌పి మాట్లాడుతూ నగర పరిసర ప్రాంతాల గురించి కూలం కుషంగా చర్చిస్తూ, ట్రాఫిక్, రెగ్యులేషన్‌పై క్షుణ్ణంగా చర్చించారు. మద్రాసు బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతాల ట్రాఫిక్ పై ప్రత్యేక దష్టి సారించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజల దష్టి ఎక్కువగా ట్రాఫిక్ పోలీసుల విధులపైనే కేంద్రీకతమై ఉంటుందన్నారు. ద్విచక్ర వాహనలు రాంగ్ రూట్‌లో వెళ్ళడం, అనధికార పార్కింగ్ లను ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ట్రాఫిక్ నియమనిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఈ-చలానా ద్వారా జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు. నగర జనాభా పెరుగుదల, వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వలసలు, వాణిజ్య ప్రాంతం కావడం వల్ల నిత్యం వివిధ ప్రాంతాల నుండి ప్రజలు రాకపోకలు, విద్యాసంస్థల కేంద్రంగా ఉండటం తదితర కారణాల వల్ల ట్రాఫిక్ నిర్వహణ సవాలుగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లాలోని వాహనాల వివరాలు, యు-టర్న్ పాయింట్స్, పార్కింగ్ ప్రాంతాలు, వ్రాంగ్ పార్కింగ్, బారికేడింగ్, వన్ వే, ట్రాఫిక్ పాయింట్స్, ఆటోల కదలికలు, విఐపి ల రద్దీ, కార్యాలయాల పని సమయాలు, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ తదితర అంశాలపై కూలంకషంగా చర్చించారు. ట్రాఫిక్ సిబ్బందిని నియమించిన ప్రదేశంలోనే ఉండి ప్రజలకు అసౌకర్యం లేకుండా ట్రాఫిక్ నియంత్రించాలన్నారు. సిబ్బందిపై వచ్చే అవినీతి ఆరోపణలకు ఉపేక్షించేది లేదన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిం చాలన్నారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులతో సమీక్షిస్తున్న ఎస్‌పి

అర్హులందరికీ ఇళ్లు మంజూరు

మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి -పొదలకూరు

పొదలకూరు మండలానికి 6 వేల ఇళ్లు మంజూరు చేశామని వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇనుకుర్తి, ముదిగేడు గ్రామాల్లో బుధవారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో ఇల్లు కట్టుకుంటామని ముందుకు వస్తే అర్హులైన అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన విశిష్టమైన కార్యక్రమం 'గడపగడపకు మన ప్రభుత్వం' అని తెలిపారు. మండలంలో రెవెన్యూ సమస్యలు ఉన్నాయన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లానని చెప్పారు. దీనిపై ప్రత్యేక దష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలంలో ఎప్పటినుంచో అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి అసైన్మెంట్ కమిటీ ఏర్పాటు చేసి గ్రామాల వారీగా అనుభవదారుల జాబితాలు సేకరిస్తామన్నారు. జిల్లా స్థాయి అధికారుల సమక్షంలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. ఇనుకుర్తి, ముదిగేడు గ్రామాల్లో సుమారు ఐదు కోట్ల రూపాయల అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇంకా ప్రజలు కోరుకునే అభివద్ధి పనులు చేపడతామన్నారు. గ్రామాల అభివద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. తొలుత ఆయన గ్రామంలో వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, మండల వైసిపి నాయకులు జి. గోపాల్ రెడ్డి, కే. చిన్న బ్రహ్మయ్య, పెద్దమల్లు రమణారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, రమణయ్య, మద్దిరెడ్డి రమణారెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్ ఉన్నారు.

ప్రారంభోత్సవం చేస్తున్న మంత్రి కాకాణి

కలెక్టర్ విస్తృత పర్యటన

వలేటివారిపాలెం సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : కలెక్టర్ ఎం హరినారాయణన్ కందుకూరు రెవెన్యూ డివిజన్ పరిధిలో బుధవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన సబ్ కలెక్టర్ శోభితతో కలిసి వలేటివారిపాలెం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ హాజరు రిజిస్టర్, స్పందన ఫిర్యాదుల రిజిస్టర్లు, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజలు సంతప్తి చెందేలా మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా తరచూ సచివాల యాలను తనిఖీ చేయాల్సిన భాధ్యత ఎంపిడిఒలపై ఉందని సూచించారు. సచివాలయ సేవల పట్ల ఆయన ఒకింత అసంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం బడేవారిపాలెం సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. డివిజనల్ అభివద్ధి అధికారి పద్మజా, తహసిల్దార్ సుందరమ్మ, మండల అభివద్ధి అధికారి రఫీక్ ఆ హమద్ ఉన్నారు.

ప్రజాశక్తి - లింగసముద్రం : జగనన్న ఇళ్ల నిర్మాణాలపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని కలెక్టర్ హరి నారాయణ్ తెలిపారు. బుధవారం ఆయన మండలంలోని పెంట్రాల, లింగసముద్రంలోని జగనన్న హౌసింగ్ లేఔట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రెడు చోట్ల లబ్ధి దారులతో మాట్లాడారు. అధికా రులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. హౌసింగ్ కాలనీలను వేగవంతంగా పూర్తిచేసేలా అది కారులు పని చేయాలని ఆదేశిం చారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం చేయూడానికి ముందే విద్యుత్ నీటి సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, జిల్లా అధికారులు,తహశీల్దార్, సుధాకర్,ఎంపిడిఒ శేషుబాబు ఉన్నారు.

లింగసముద్రంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వాహనాల ఫిట్‌నెస్‌పై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి ఏడాది విద్యా సంస్థల వాహనాల ఫిట్నెస్ కాలపరిమితి మే నెల 15వ తేదీన ముగిసిందని, విద్యాసంస్థల బస్సుల సామర్థ్య ధ్రువీకరణ పత్రం కోసం వాహనాలు స్థానిక రవాణా కార్యాలయానికి తీసుకొచ్చి ఫిట్నెస్ తాజాగా ధ్రువీకరణ పత్రాలను పొందాల్సి ఉంటుందని జిల్లా ఉపరవాణా కమిషనర్ బి.చందర్ తెలిపారు. బుధవారం నగరంలోని ఆర్‌టిఒ కార్యాలయంలో విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహన ఫిట్నెస్ కోసం వచ్చే విద్యాసంస్థల డ్రైవర్లకు ఉపరవాణ కమిషనర్ కార్యాలయంలో ప్రతిరోజు రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. దీనిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. రహదారి ప్రమాదాలు జరగకుండా విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వాహన డ్రైవర్లు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రాంతీయ రవాణా శాఖా ఇన్‌ఛార్జి అధికారి కొర్రపాటి మురళీమోహన్, మోటారు వాహనా తనిఖీ అధికారులు బాల మురళీకష్ణ, కార్తీక్ పవన్, ఎస్‌కె.బాబు, పరిపాలన అధికారి బి కిషోర్ సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు పూర్ణచంద్రరావు,స్వప్నిల్ రెడ్డి, రఘువర్ధన్ రెడ్డి ఉన్నారు.

వ్యవసాయ మోటార్ ధ్వంసంపై ఫిర్యాదు

తోటపల్లిగూడూరు : వ్యవసాయ మోటార్ ధ్వంసం చేయడమే కాకుండా, దౌర్జన్యానికి పాల్పడ్డ ఘటనపై ఫిర్యా దు అందిందని పోలీసులు బుధవారం తెలిపారు. మండలంలోని పొట్లపూడి గ్రామానికి చెందిన బత్తల దీ పక్ కు చెందిన వ్యవసాయ వి ద్యుత్ మోటార్ ను అదే ప్రాం తానికి చెందిన గంపా దాస్ అ నే వ్యక్తి ధ్వంసం చేశాడు. ఇదే మని అడిగిన దీపక్ పై దౌర్జ న్యం చేయడమే కాకుండా నీకు దిక్కున్న చోట చెప్పు కో అం టూ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్న ట్లు పోలీసులు తె లిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వేసవిలో అప్రమత్తత అవసరం

పొదలకూరు :ఎండలు నిప్పుల కొలిమిలా మారిన నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహమ్మదాపురం ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం ఆయన ఎండలోల్లో ప్రజలు పాటిం చాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎండ సమయంలో బటయ తిరగొద్దని సూచించారు. మజ్జిగ, కొబ్బరినీళ్లు, మంచినీళ్లు ఎక్కువగా తీసుకోవాలని వైద్యాధికారి రమేష్ బాబు చూచించారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :మానవాళి మనుగడను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అటవీ శాఖ క్షేత్ర అధికారి వై మోహన్‌రావు పేర్కొన్నారు. మండలంలోని అయ్యవారిపల్లె వనసంరక్షణ సమితి సభ్యులకు బుధవారం పర్యావరణ జీవనశైలిపై అవగాహన కల్పించారు. ప్రపంచ మానవాళికి ముప్పు ఏర్పడేలా అనేక అంతుచిక్కని అంటువ్యాధులతో ప్రజలంతా సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. నివారణకు అందరూ చెట్లను నాటాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని చెప్పారు. సర్పంచ్ డేగా వెంకటేశ్వర్లు, ప్రజలు, సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగి సస్పెన్షన్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : సచివాలయ ఉద్యోగిపై వేటు పడింది. వివరాల మేరకు మండలం పోట్లపూడిలో గ్రామ సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చలం వెంకటేష్‌ను అధికారులు సస్పెండ్ చేశారు. భార్య ఉండగానే వెంకటేష్ గత కొంతకాలం నుంచి మరో మహిళతో వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్నాడు. ఆ మేరకు నిఘా పెట్టిన భార్యకు నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ ప్రాంతంలోని ఓ లాడ్జిలో మరో మహిళతో ఉనన వెంకటేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఆమె నుంచి ఫిర్యాదు అందుకున్న బాలాజీ నగర్ పోలీసులు వెంకటేష్‌పై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సచివాలయ శాఖ ఉన్నతాధికారులు వెంకటేష్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు బుధవారం అందాయని ఎంపిడిఒ కన్నం హే మలత తెలిపారు.

విద్యార్థులకు 'ఇంటూరి' అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో కందుకూరు పట్టణానికి చెందిన మధిర బ్రహ్మానందం కుమార్తె మధిర హేమ రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్, కందుకూరు పట్టణంలో 1వ ర్యాంక్, పట్టణంలోని డివి నగర్‌కు చెందిన పొడపాటి సురేష్ కుమారుడు పొడపాటి వెంకట సాయి సాత్విక్ జెఇఇ మెయిన్స్‌లో ఇండియా పరిధిలో 97వ ర్యాంక్ సాధించారు. ఇద్దరు విద్యార్థులను కందుకూరు పార్టీ కార్యాలయంలోకందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు సత్కరించి అభినందించారు.ఇంటూరి నాగేశ్వరావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులలో మంచి ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు, మధిర బ్రహ్మరూప్ పాల్గొన్నారు.

ర్యాంకర్లను అభినందిస్తున్న ఇంటూరి

వడదెబ్బకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కందుకూరు :గత నాలుగైదు రోజులుగా కందుకూరులో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పైగానే నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిం వుతున్నారు. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో పట్టణంలోని కనిగిరి రోడ్డులోని శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన ఇరువూరి మాలకొండయ్య (75) బుధవారం వడదెబ్బకు మతి చెందాడు. మాలకొండయ్య మంగళవారం మధ్యాహ్నం నుంచే తీవ్ర ఆయాసంతో అస్వస్థతకు గురయ్యాడు. బుధవారం శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా మారి ప్రాణాలు కోల్పోయాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇరువూరి మాలకొండయ్య (ఫైల్)

ఉత్సాహభరితంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : నెల్లూరు జిల్లా ఆటో కార్మిక సం ఘం, నగర సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో బుధవారం క్రికెట్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పోటీలను సిఐటియు నగర కార్యదర్శి జి. నాగేశ్వరరావుటీ పోటీలను ప్రారంభించారు. ఆటో కార్మికుల క్రీడా పోటీలలో భాగంగా క్రికెట్ సెమీఫైనల్ మ్యాచ్‌లు జరిగాయి. తొలుత పిఎస్ఆర్ బస్టాండ్ ఆటో స్టాండ్ కామ్రేడ్స్ జట్టుతో ఆర్టిసి బస్టాండ్ ఆటో కామ్రేడ్స్ జట్టు తలపడింది. బ్యాటింగ్ చేసిన ఆర్టీసీ ఆటో స్టాండ్ కార్మికులు 10 ఓవర్లలో 5 వికెట్లను కోల్పోయి 89 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ కు దిగిన పిఎస్ఆర్ బస్టాండ్ టీమ్ 7 వికెట్ల నష్టానికి 63 పరుగులు చేసి ఓటమి చెందింది. అనంతరం సాయంత్రం జరిగిన సెమీ ఫైనల్ 2 మ్యాచ్లో మినీ బైపాస్ అంకమ్మ తల్లి ఆటో స్టాండ్ టీమ్ తో తోటపల్లిగూడూరు మండలం నరుకూరు సెంటర్ పోటీకి దిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన అంకమ్మ తల్లి ఆటో స్టాండ్ 10 ఓవర్స్ లో 8 వికెట్స్ కోల్పోయి 53 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన నరుకూరు సెంటర్ ఆటో స్టాండ్ జట్టు ఒకటిన్నర ఓవర్ మిగిలి వుండగానే (8.4) ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 55 పరుగులు విజయాన్ని అందుకొంది. ఈ నెల 18వ తేదీన ఉదయం 9 గంటలకు విఆర్‌సి గ్రౌండ్లో ఆర్‌టిసి ఆటో కార్మికులు, తోటపల్లి గూడూరు మండలం నరకూరు సెంటర్ జట్టు మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని (సీఐటీయు) ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :విద్యుత్‌ఘాతానికి గురై ట్రాక్టర్ డ్రైవర్ మతి చెందిన ఘటన బుధవారం జరిగింది. ఎస్ఐ కె. ఇంద్రసేనా రెడ్డి తెలిపిన మేరకు మండలం కోడూరు పంచాయతీ టెంకాయతోపు ప్రాంతానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ యాకసిరి శీనయ్య (23) విద్యుత్ షాక్ తగిలి మతి చెందాడు. టెంకాయ మట్టల కోసం ఇతడు ట్రాక్టర్ తీసుకొని పల్లికొండ వాసుదేవు అనే రైతు రొయ్యల గుంటల వద్దకు వెళ్లాడు. రొయ్యల చెరువు కట్టపై వున్న విద్యుత్ తీగలను సవరిస్తున్న సమయంలో శీనయ్య కు విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. శీనయ్య మత దేహాన్ని పోస్టుమార్టం కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఇంద్రసేనా రెడ్డి తెలిపారు. శీనయ్య మతితో ఆనాధలుగా మిగిలిన భార్య, బిడ్డకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ట్రాఫిక్ సిబ్బంది రక్షణకు చర్యలు

ప్రజాశక్తి -కందుకూరు

ఎస్‌సి ఉత్తర్వుల మేరకు కందుకూరు డిఎస్‌పి రామచంద్ర ఆధ్వర్యంలో బుధవారం కందుకూరు పట్టణంలో ట్రాఫిక్ విధులు నిర్వహించే ట్రాఫిక్ సిబ్బందికి రక్షణకు చర్యలు తీసుకున్నారు. ఎండల తీవ్రత దష్ట్యా వారి యొక్క విధులలో ఇలాంటి ఇబ్బందులు గురికాకుండా ట్రాఫిక్ సిబ్బందికి టోపీలు, కళ్లజోళ్లు, శ్యాండ్ బాగులు అందజేశారు.

మహానాడు కమిటీలో ఇంటూరి రాజేష్‌కు స్థానం

ప్రజాశక్తి -కందుకూరు : ఎన్‌టిఆర్ శతజయంతి సందర్భంగా మే 27, 28 తేదీల్లో రాజ మండ్రిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడులో వాలంటీర్ నిర్వహణ కమిటీలో టిడిపి నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్‌కి స్థానం కల్పించారు. దీంతో ఆయన పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబుకి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చన్నాయుడుకి ఇంటూరి రాజేష్ హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలుపుతున్న ఇంటూరి రాజేష్

పారిశుధ్య నిర్వహణకు చర్యలు : మేయర్

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ బుధవారం స్థానిక 28వ డివిజన్ శాంతి నగర్ ప్రాంతంలో పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ అహల్యతో కలిసి సందర్శించారు. డివిజన్లోని 28/3 సచివాలయ పరిధిలోని వీధులు, డ్రెయిన్ కాలువలను మేయర్ పరిశీలించారు. మేయర్ మాట్లాడుతూ డివిజన్ వ్యాప్తంగా అన్ని వీధులు, రోడ్లు, కూడళ్లలో చెత్త వ్యర్థాలు ఎక్కడ కూడా కనిపించకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శాంతి నగర్ లో సి.సి రోడ్డు కావాలని స్థానికులు అడుగగా మేయర్ స్పందిస్తూ ఇంతకుముందు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శాంతి నగర్ ను పర్యటించినప్పుడు స్థానిక ప్రజలు సి.సి రోడ్డు కావాలని వారి దష్టికి తీసుకువచ్చారన్నారు. ఆయన వెంటనే సిసి రోడ్డు మంజూరు చేయించారన్నారు. రోడ్డుకు టెండరు పూర్తయిందన్నారు. రోడ్డు నిర్మాణం ప్రారంభం కావాల్సి ఉన్నదని, త్వరితగతిన రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలిచ్చామని తెలిపారు. అనంతరం అధికారులతో మేయర్ మాట్లాడుతూ సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడి త్వరితగతిన రోడ్డు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. ఆమె వెంట స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

28వ డివిజన్‌లో పర్యటిస్తున్న మేయర్ స్రవంతి జయవర్ధన్

షాదీ మంజిల్ పనులు పూర్తి చేయాలి : ఎఐవైఎఫ్

ప్రజాశక్తి-నెల్లూరు

స్థానిక 54 డివిజన్ జనార్ధన్‌రెడ్డి కాలనీలోని షాదీ మంజిల్ పనులు పూర్తి చేయాలంటూ ఎఐవైఎఫ్ నాయకులు నిరసన చేపట్టారు. బుధవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్, ఎఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా మాట్లాడుతూ జనార్ధన్ రెడ్డి కాలనీలో పేద మధ్య తరగతి వారు అధికంగా ఉన్నారన్నారు. వీరందరూ బయట కళ్యాణ మండపంలో పెళ్లి చేసుకోవాలంటే ఖర్చులు అధికమౌతాయని, ఈ నేపథ్యంలో ముస్లిం మైనార్టీల కోసం ఒక షాది మంజిల్ నిర్మించాలని గత ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభించి పిల్లర్లు వేశారన్నారు. ఎన్నికలు రావడం వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లు గడుస్తున్నప్పటికీ గతంలో పిల్లర్లు ఏ విధంగా అయితే వేసి ఉన్నాయో అలానే ఉన్నాయి షాది మంజిల్ నిర్మించాలని ఆలోచన ఈ ప్రభుత్వానికి లేకపోవడం దారుణమన్నారు. నుడా పరిధిలో ఉన్న ఈ షాది మంజిల్ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షానవాజ్, ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి అహ్మద్, ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శి గౌస్, వాహనాల మధు, ఏఐవైఎఫ్ నాయకులు సర్దార్, బాదుల్లా, కరీముల్లా, సుల్తాన్, మునాఫ్, అల్తాఫ్, కలీం, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు

19న ఇంటర్వ్యూలు

తోటపల్లిగూడూరు :స్త్రీ శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేసేందుకు ఈ నెల 19వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు సిడిపిఒ హేనా సుజన్ తెలిపారు. ఈ మేరకు ఆమె తన కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లకు నెల్లూరు ఆర్‌డిఒ ఆఫీసులో ఉదయం 9 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖాళీల వివరాలు వెల్లడించారు.

వలేటివారిపాలెం :స్త్రీ శిశుసంక్షేమ శాఖ కందుకూరు ప్రాజెక్టు పరిధిలోని వలేటి వారిపాలెం మండలం, కొండసముద్రం గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు సంబంధించి ఈ నెల 20న ఇంటర్వ్యూలు నిర్వహిం చనున్నట్లు మండల పర్యవేక్షకురాలు సునీత బుధవారం తెలిపారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు దరఖాస్తు చేసు కున్న వారు తమ ఒరిజనల్ సర్టిఫికేట్లు, జెరాక్స్ కాపీలతో హాజరుకావాలన్నార.

విద్యార్థులు సృజనాత్మకతను కలిగుండాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

పెద్దలు చెప్పడం ద్వారా గానీ, పుస్తకాలు చదివి గానీ, కథలను చెప్పడం విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనమని గ్రంథాలయాధికారి నారాయణ రావు అభిప్రాయపడ్డారు. స్థానిక గ్రంథాలయంలో బుధవారం వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు నక్క, కొంగ, ఒక రాజు ఏడుగురు కొడుకులు, కుందేలు తెలివి, తదితర కథలను విద్యార్థులు చెప్పారు. మరి కొంతమంది విద్యార్థులు సినిమా పాటలకు డ్యాన్స్ వేసి అలరించారు. అనంతరం రాష్ట్ర చిహ్నాల పుస్తకాల్లో ఉన్న కథలు పలు అంశాల గురించి సభ్యులపై రాసి వివరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పుల్లయ్య నాయుడు, కదిరినాయుడుపల్లి, రాజుపాలెం, మినీ గ్రంథాలయ నిర్వాహకులు ప్రభావతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

కాకర్ల ట్రస్ట్‌కు అభినందనలు

ప్రజాశక్తి-ఉదయగిరి

కాకర్ల ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్ రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్యలు లింగనేని పల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించడంపై గ్రామస్తులు కుటుంబీకులు ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌కు అభినందనలు తెలిపారు. బుధవారం మండల పరిధిలోని లింగమనేనిపల్లికి గ్రామానికి చెందిన బరిగి సుబ్బరాయుడు ప్రమాదవశాత్తు మామిడి చెట్టుపై నుంచి పడి రెండు చేతులు విరిగాయి. ఈ క్రమంలో స్థానిక రైతు సంఘం నాయకులు ఎంపిటిసి కాకు విజయ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య నిమిత్తం రూ.10వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. షేక్ నాయబ్ రసూల్, నూరుల్లా, మేకల రబ్బాని, తుమ్మల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ క్లబ్ సభ్యులకు సత్కారం

ప్రజాశక్తి-కావలి

ఏపి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపియుడబ్ల్యుజె) జిల్లా శాఖ నూతన కమిటీలో జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన కావలి సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్ట్ క్లబ్ నాయకులు ఒటేటి నాగేశ్వరరావు, ఈసీ మెంబర్‌గా ఎన్నికైన మామిడాల సాయికుమార్‌లను జర్నలిస్ట్ క్లబ్ సభ్యులు బుధవారం ఘనంగా సత్కరించారు. స్థానిక రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో జర్నలిస్ట్ మిత్రులు దుశ్శాలువాతో, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-సంగం

ఎండ తీవ్రత అధికంగా ఉంటున్న నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రతిమ సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు ఉదయం 11 గంటల లోపల పనులు పూర్తి చేసుకుని ఇళ్లకు వెళ్లిపోవాలని సూచించారు. వడదెబ్బ తగలకుండా అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణీలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులుంటే పిహెచ్‌సికి రావాలని సూచించారు.

120 మంది చిన్నారులకు ఖత్నాలు

ప్రజాశక్తి-ఉదయగిరి

రహమతుల్ లీల్ ఆలమీన్ ట్రస్ట్ చిన్న మసీదు మర్కస్ పాలకమండలి చేతుల మీదుగా ఉదయగిరి చుట్టుపక్కల గ్రామాల 120 మంది ముస్లిం చిన్నారులకు ఒడుగుకు చేసినట్లు జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలలో ఉచితంగా ఒడుగుల ఖత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దస్తగిరి అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ ఉదయగిరి కేంద్రంలో కనీసం ఒడుగులు చేసే వైద్యులు లేకపోవడం సోచనయమని ఉదయగిరి వైద్య సౌకర్యాలకు ఎంత వెనుకబడి ఉందోనని గుర్తు చేశారు. ట్రస్ట్ సభ్యులు ఉచితంగా 120 మంది చిన్నారులకు ఒడుగులను చేయడం చాలా అభినందనియమని ఈ సంప్రదాయాన్ని ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. చిన్న మసీదు ముత్తవల్లి షేక్ హుమాయిన్ మౌలానా ఆదం షఫీ షేక్ కలాం షేక్ ముదశిర్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ ఎస్దాని, దుర్గంపల్లి ప్రధానోపాధ్యాయులు చిన్న, మసీదు మాజీ కమిటీ ప్రెసిడెంట్ షేక్ జాఫర్ అహ్మద్, పట్టణం వైసిపి నాయకులు ఎంఏ రియాజ్ పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-కావలి

జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో, బుధవారం కావలి ఆర్‌డిఒ ఆఫీస్ ఎదురుగా, మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం సంతోషకరమని జిల్లా కార్యదర్శి సమ్మను.వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. జనసేన పార్టీ కావలి శాఖ ఆధ్వర్యంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పబ్బాసాయివిటల్ ఆధ్వర్యంలో మండుటెండలో ఎవరైతే పాదాచారులు, టూవీలర్స్ వాహనదారులు, ఆటో వారిని, బస్సులు సైతం, ఆపి సుమారు 2000 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కావలి అధికార ప్రతినిధి రిషికేష్, కావలి ఉపాధ్యక్షులు గడి నాగార్జున, బోగోలు మండల ఇన్‌ఛార్జి కత్తుల శివశంకర్, కావలి పట్టణ కార్యదర్శి ప్రవీణ్, షేక్ కాలేషా, పివి సాయి రమణ, కే మదన్, ఆర్ పృథ్వీ, ఆర్ తేజ, సిహెచ్ మనోజ్, జి సాయికృష్ణ, ఆర్ ఉదయ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలి

ప్రజాశక్తి-కొడవలూరు

ఉపాధి పనుల వద్ద ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచాలని డ్వామా ఏపీడీ మదుల సూచించారు. స్థానిక డ్వామా కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో బుధవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వీహెచ్సీల్లో ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తగినన్ని లభ్యమవుతున్నందున వాటిని ఉపాధి కూలీల నిమిత్తం తీసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని చెప్పారు. పనుల సమయంలో ఎవరైనా కూలీలు నీరసిస్తే వెంటనే ఓఆర్‌ఎస్ తాగించి పీహెచ్సీలకు పంపాలని చెప్పారు. కూలీలు పని చేసే చోట నీడ కోసం విధిగా పట్టలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధి కూలీలంతా ఉదయం 6 గంటలకే పనికి వచ్చి ఉదయం 10 గంటలకు పని ముగించుకొనేలా చూడడంతోపాటు ప్రతీ కూలీ తమ వెంట 3 లీటర్ల మంచి నీళ్లు తీసుకొచ్చేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎండ తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఉదయం 10 గంటలపైన ఎట్టి పరిస్థితుల్లో పనులు చేయించరాదని ఆదేశించారు. సమావేశంలో ఏపీఓ రాజశేఖర్, టి.ఏ రియాజ్,ఎఫ్‌ఐ కొప్పు రమేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల పోస్టర్లు ప్రదర్శించాలి

ప్రజాశక్తి-కొడవలూరు

సచివాలయాల్లో సంక్షేమ పథకాల పోస్టర్లను విధిగా ప్రదర్శించాలని ఎంపిడిఒ పి.సుబ్రమణ్యం సూచించారు. మండలంలోని రామన్నపాలెం, ఆలూరుపాడు సచివాలయాలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పోస్టర్లను సచివాలయాల గోడలకు తప్పక అంటించాలని కలెక్టర్ ఆదేశించి ఉన్నారని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల తాజా జాబితాలను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రతి రోజూ సాయంత్రం 3నుంచి 5 గంటల దాకా స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఇందుకు వలంటీర్ల సహకారం తీసుకోవాలని చెప్పారు. సంక్షేమ కేలండర్ ప్రతీ సచివాలయంలో తప్పక ఉండాలన్నారు. సచివాలయ సిబ్బంది ఏవైనా కార్యాలయ పనులపై వెళితే విధిగా మూమెంట్ రిజిష్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. ఎంపిడిఒ వెంట పంచాయతీ కార్యదర్శి డి.సురేష్ కుమార్, వెల్ఫేర్ అసిస్టెంట్ సునీల్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-జలదంకి

రాష్ట్ర అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయ రెడ్డి పార్టీ శ్రేణులకు జలదంకి మండలం ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సోమరప్పాడు గ్రామంలో జలదంకి మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్‌రెడ్డి ఇంటికి మెట్టుకూరు వచ్చారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మెట్టుకురిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెట్టుకూరు ధనుంజయరెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజల వద్దకి ప్రభుత్వ సేవలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకి సాధ్యమైందన్నారు. సచివాలయాల ఏర్పాటుతో రెవెన్యూ సేవలు వీసా పాస్‌పోర్టుల వంటివి కూడా సచివాలయాల్లోనే పొందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. రిజిస్ట్రేషన్లు ప్రక్రియ కూడా సచివాలయాల్లోనే చేసుకోవచ్చన్నారు. ఏమైనా పనులు ఉంటే గతంలో ప్రజలు ఎంఎల్‌ఎల వద్దకు వెళ్లే వారని జగనన్న పాలనలో ఎంఎల్‌ఎ ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తుందన్నారు. జలదంకి మండలంలో నాయకులను సమన్వయం చేసి పార్టీ పరిశీలకునిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చేవూరు జనార్ధన్ రెడ్డి, సర్పంచ్ చేవూరు సులోచనమ్మ, జలదంకి మాజీ సర్పంచ్ జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, జలదంకి ఎంపిటిసి పోట్లూరి వెంకమ్మ, సర్పంచ్ చలంచర్ల అనురాధ, అన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకుడు పులిమి బాబుల్ రెడ్డి, గట్టుపల్లి వైస్ సర్పంచ్ గుమ్మలంపాటి సుబ్బారావు, గోపన్నపాలెం సర్పంచ్ గండు వెంక రెడ్డి, కేశవరం మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, చామదల సర్పంచ్ ఎంపిటిసి పసుపులేటి అమరావతి, కొత్తపాలెం మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, గోసు మధు యాదవ్, సోషల్ మీడియా కోకన్వీనర్ డేగ సురేష్ యాదవ్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మెట్టుకూరి ధనుంజయరెడ్డి

ఇళ్ల నిర్మాణాల పురోగతి పెంచడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూర్ అర్బన్

ఇంటి నిర్మాణం మొదలు పెట్టేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని లబ్ధిదారులను గుర్తించి వారు ఇంటి నిర్మాణం మొదలు పెట్టేందుకు పొదుపు సంఘాల ద్వారా రమణ సహాయం అందించడం జరుగుతుందని మున్సిపల్ బి నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పురపాలక సంఘ పరిధిలో ఇళ్ల నిర్మాణాల పురోగతి పెంచడం కోసం బుధవారం స్థానిక మున్సిపల్ కమిషనర్ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నెల్లురుపాలెం, పమిడిపాడు లేఅవుట్లను లబ్ధిదారులను సచివాలయానికి పిలిపించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంటి నిర్మాణం మొదలు పెట్టేందుకు ఆర్థిక పరిస్థితి బాగాలేని లబ్ధిదారులను గుర్తించి వారు ఇంటి నిర్మాణం మొదలు పెట్టేందుకు పొదుపు సంఘాల ద్వారా రుణ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇదే క్రమంలో మిగిలిన లబ్ధిదారులు కూడా త్వరితగతిన నిర్మాణాలు మొదలు పెట్టేందుకు వారితో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే దిశగా వారికి పూర్తి తోడ్పాటు అందిస్తున్నట్లు కమిషనర్ తెలియజేశారు. వారివెంట హౌసింగ్ డి.ఇ.నటరాజ్, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఖాసిం, మెప్మా సి.ఒ మాధవి, భేగ్, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో మాట్లాడుతున్న కమిషనర్

ఇంధనం వాడకంపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

జిల్లా ఫారెస్ట్ అధికారి ఆదేశాల మేరకు స్థానిక పెట్రోల్ బంకుల వద్ద పర్యావరణహిత జీవనశైలిలో భాగంగా మర్రిపాడు అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి రవీంద్రబాబు ఇంధనం వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంపై పెట్రోల్ బంకుల వద్ద ఇంధనం వాడకంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పెట్రోల్ బంకుల వద్దకు వచ్చిన వాహనదారులకు ఫ్యూయల్లీ ఎంత తక్కువ వాడితేఅంత తక్కువ విధానంలో అవగాహన కల్పిస్తూ బ్యాటరీ వాహనాలు వాడడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చన్నారు. తక్కువ దూరం పోవాలంటే సైకిల్‌ను ఉపయోగించి ఇంధనం పొదుపు చేయాలని సూచించారు. ఇళ్లలో అవసరమైన మేరకే విద్యుత్‌ను వాడాలన్నారు. అనంతరం పెట్రోల్ బంకుల్లోచెత్త చెదారాన్ని సిబ్బంది కలిసి తీసివేసి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ కొండారెడ్డి, ఎఫ్‌బిఒ కె.మల్లికార్జునరావు, హుస్సేన్ బాషా, నరసింహులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విద్యుత్, రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని సమస్యలను పరిష్కరించడంలో అధికారుల తీరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ వారిపై మండల సర్వసభ్య సమావేశంలో నాయకులు ధ్వజమెత్తారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గవదకట్ల వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయతీ వారీగా చేసిన పనులు ఆమె పర్యవేక్షిస్తానని పనులు నాణ్యతగా చేపట్టి ఉండాలన్నారు. కొంతమంది నాయకులు గతంలో వర్గ విభేదాలు ఉన్నాయని వాటిని పక్కనబెట్టి అందరం కలిసికట్టుగా పనిచేసే మండల అభివృద్ధికి కృషి చేద్దామని ఆమె దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సొసైటీ డైరెక్టర్ కామేపల్లి వెంకటరత్నం మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు చాలా అధికంగా ఉన్నాయన్నారు. ఆ సమస్యను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులపై మండిపడ్డారు. అలాగే రెవెన్యూ అధికారులు మాటలు గారడి చేస్తున్నారు కానీ, పనులు మాత్రం చేయడం లేదన్నారు. కనీసం ఒక ధ్రువీకరణ పత్రం కావాలన్నా కూడా మాటలు చెబుతూ నెలలు తరబడి తిప్పుకుంటున్నారే కానీ వారికి సకాలంలో పత్రాలకు సంబంధించి భూ సమస్యలకు సంబంధించి ఏవైనా దరఖాస్తులు చేసుకుంటే వాటిని పనిచేయకుండా రిజెక్ట్ చేస్తున్నారని తెలిపారు. దీంతో లబ్ధిదారుడికి చెల్లించిన డబ్బు వృథాగా పోవడంతో పాటు పనులు కాకుండా చాలా ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. ఆ సంబంధిత శాఖ అధికారులు ఇకపై అలా జరగకుండా చూసుకుంటామని సభలో తెలియజేశారు. అనంతరం శాఖల వారీగా జరుగుతున్న పనులు గురించి చర్చించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావెల నాగేంద్ర, ఎంపిడిఒ విజయభాస్కరరావు, తహశీల్దారు అబ్దుల్ హమీదు, వైస్ ఎంపిపిలు చంచల మధు, దేవరబోయిన మధు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

కూలీలకు మజ్జిగప్యాకెట్లు అందజేస్తున్న ఎపిఒ

'ఉపాధి' కూలీలకు సహాయక చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-సీతారామపురం

ఉపాధి కూలీలు పని ప్రదేశంలో ఎండ తీవ్రతను తట్టుకునేలా క్షేత్ర సహాయకులు తగిన చర్యలు తీసుకోవాలని ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ సుహాసిని తెలిపారు. బుధవారం సీతారామపురంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆమె పరిశీలించి ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎండ తీవ్రతలు రోజు రోజుకు అధికమవుతున్న నేపథ్యంలో కూలీలు ఉదయం 6 గంటలకే పని వద్దకు చేరుకుని సిబ్బంది తెలిపిన కొలతల ప్రకారం ఇచ్చిన పనిని 10 గంటలకల్లా ముగించి వెళ్లాలని ఆమె తెలిపారు. పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేయాలన్నారు. పని కోరిన కూలీల అందరికి అందరితో నిర్దిష్టమైన పనిని చేయించి కూలీలకు కనీస వేతనం పడేలా చూడాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని హార్టికల్చర్‌పై రైతులకు అవగాహన కల్పించి ఆ దిశగా పనులు జరిగేట్టు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఈసీ సువార్తయ్య, సిబ్బంది ఉన్నారు.

మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-జలదంకి

జలదంకి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షులు గోచిపాతల వెంకటరమణయ్య అధ్యక్షతన బుధవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో అవసరమైన పనులకు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, జెడ్‌పిటిసి శివలీలమ్మ, మస్తాన్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ఆర్థికసాయం అందించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

ఆర్థికంగా వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టి దళితులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ.10వేల ఆర్థికసాయం అందించాలని దళిత సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి పేర్కొన్నారు. దళితులకు ఆర్థిక సాయం అందించాలని, తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు రూ.10వేల ఆర్థికసాయాన్ని అందిస్తుందని, ఆర్థికంగా వెనుకబడిన ఎస్‌సి, ఎస్‌టి దళితులకు రూ.10వేలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఏ శ్రీనివాసులు, వి వెంకయ్య దళితులు తదితరులు పాల్గొన్నారు.

ప్రవీణ్ ఆసుపత్రి ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలోని క్రిస్టియన్‌పేట మొదటి వీధిలోని డాక్టర్ ప్రవీణ్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమానికి బుధవారం కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు హాజరై ప్రారంభోత్సవాలను గావించారు. మాలేపాటి హాస్పిటల్ ప్రాంగణానికి విచ్చేసిన సందర్భంగా మంగళ వాయిద్యాలతో ఆయనను ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ డాక్టర్ ప్రవీణ్ సేవల గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని, వైద్యవృత్తిని నూటికి నూరుశాతం పేదలకు పంచగల వ్యక్తి ప్రవీణ్‌ను కొనియాడారు. ఇదే విధంగా ఇంకా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని డాక్టర్ ప్రవీణ్ కుటుంబసభ్యులందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నానని తెలిపారు. ఆయనతోపాటు పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హాస్పిటల్‌ను ప్రారంభిస్తున్న సుబ్బానాయుడు

క్రైం కార్నర్

ఉరేసుకుని యువకుడి మృతి

ప్రజాశక్తి-సీతారామపురం

వర్రా శ్రీనివాసులు అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని బోడసిద్ధాయపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న వెంటనే ఎస్ఐ కె.కిషోర్‌బాబు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన వివరాలు తెలుపుతూ బోడ సిద్ధాయపల్లి గ్రామానికి చెందిన వర్రా శ్రీనివాసులు (31) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన జోడు వెంకటలక్ష్మి అనే ఆమెపై తరచూ గొడవ పడుతూ ఉండేవాడని అదే క్రమంలో బుధవారం వారి మధ్య గొడవలు జరిగాయని ఆ నేపథ్యంలో జోడు వెంకటలక్ష్మి అనే మహిళ పోలీస్ స్టేషన్‌లో మృతుడిపై ఫిర్యాదు ఇవ్వడానికి వస్తున్న తరుణంలో ఆమెతో గొడవకు దిగిన వర శ్రీనివాసులు అనే వ్యక్తి భయంతో ఇంట్లో ఉరివేసుకొని చనిపోయినట్లుగా గుర్తించామన్నారు. మృతునికి ఇంకా పెళ్లి కాలేదనీ, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కిషోర్ బాబు తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి-జలదంకి

మానవ మనుగడకు ఆధారమైన పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉన్నదని ఎంపిడిఒ శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం కావలి ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో పర్యావరణం జీవనశైలి అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మానవ మనుగడకు పర్యావరణమే ఆధారమని తెలిపారు. చక్కని పర్యావరణం ఉన్నచోట ఆసుపత్రుల అవసరం ఉండదన్నారు. పర్యావరణంపై లక్ష్యం వహించడం వల్లే ప్రకతి ప్రభుపాలకు గురికావాల్సి వస్తుందని తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తే ప్రకృతి ప్రకోలకు బలికాకుండా రక్షించబడతామని తెలిపారు. కానీ అభివృద్ధి చెందుతున్న నాగరికతతో పాటు ప్రకృతి వినాశనం పర్యావరణం విధ్వంసం కొనసాగుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మేలు చేసే మొక్కలను నాటడంతో పాటు పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం ప్రతిఒక్కరి బాధ్యతగా చెప్పుకొచ్చారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడతామని అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతినబూనారు. కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, మండల పరిషత్ అధ్యక్షులు గోచిపాతల వెంకటరమణయ్య, జెడ్‌పిటిసి శివలీలమ్మ, ఎంపిటిసిలు విజయ భాస్కర్ రెడ్డి, చామదుల సర్పంచులు, అన్ని శాఖల అధికారులు, కేశవరం సర్పంచ్ ప్రసాద్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

కృష్ణ ప్రియకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-కావలి

చైతన్య స్కూల్‌లో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకు గానూ 595 మార్కులు సాధించిన ప్రళయకావేరి కృష్ణప్రియకు ఆర్థికసాయం అందజేశారు. స్టేట్‌లో మూడవ ర్యాంకు సాధించి, అందరి ప్రశంశలు పొందింది. అలాగే జిల్లా మొదటి ర్యాంకు సాధించి జిల్లాలో ప్రజలు మన్నలు పొందింది. ఈ మేరకు బుధవారం ఎంపిడిఒ ఆఫీసులో జరుగుతున్న కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్‌రావు, ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి రూ.10వేల ఆర్థికసాయం చేసిఅభిందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అమర వేదగిరి సుబ్బారాయుడుగుప్తా, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

మినీ ట్రక్కు బోల్తా

ప్రజాశక్తి-మర్రిపాడు

నెల్లూరు-ముంబై జాతీయ రహదారిపై కంద్రిక సమీపంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మద్రాసు నుండి మర్రిపాడు స్వీట్ బేకరీలకు బియ్యం, గోధుమ పిండి లోడుతో వస్తున్న మినీ ట్రక్కు టైరుపేలి అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ ఘటనలో వాహనంలో ఉన్న డ్రైవర్, క్లీనర్ సురక్షితంగా బయటపడ్డారు.

ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-ఉదయగిరి

కులమతాలకు తావులేకుండా నిరాశ్రయులైన ప్రతి ఒక్కరికీ ఉచితముగా సేవలందించబడునని ఫౌండేషన్ అధ్యక్షులు జయసుధ తెలిపారు. బుధవారం స్థానిక స్టేట్‌పేటలో మదర్ థెరిస్సా ఫౌండేషన్‌ను బిఎంసిబి చర్చి పాస్టర్ సుధీర్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉదయగిరి పరిసర ప్రాంతాలలోని నిరాశ్రయులు వికలాంగులకు, వృద్ధులకు మదర్‌థెరిస్సా ఫౌండేషన్ ట్రస్టు శుభవార్తను తీసుకువచ్చిందని ఈ అవకాశాన్ని ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు మర్రిపాడు మండలాలకు చెందిన వికలాంగులు ట్రస్టులో రూ.100 చెల్లించి సభ్యత్వ రుసుము పొందాలన్నారు. సభ్యత్వం పొందిన వికలాంగులకు ఎటువంటి పరికరాలు అవసరమైనా ట్రస్టు తరపున ఇప్పిస్తామని తెలిపారు. ఏ ఆధారం లేని వృద్ధులకు, వికలాంగులకు ట్రస్టు తరుపున ఉచితంగా ఆశ్రమం కల్పిస్తామని, వారికి ఏ విధమైన సహాయం కావాలన్నా ఈ ట్రస్టు తరపున సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రెటరీ శారద, ఉపాధ్యక్షులు లావణ్య, ట్రెజరర్ మోజెస్, ఇ.జె ఆనందరావు, టీ బి చర్చ్ పాస్టర్ వేణు, జగ్గయ్య, గ్రాబేల్, శ్రావణ్ కుమార్, వెంకటేశ్వర రాజు, ఆంటోనీ, రమణయ్య, సీతారాంపురం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నిర్వాహకులు

Principal Junior Civil Judge Court Gudur
O.S. No. 26 / 2021
Bommireddy Bhaskar Reddy .... Plaintiff
Vs
Piti Nagaraju ......Defendant
To
Pitti Nagaraju, S/o Ramesh Babu,
Manubolu (Vi) & (M),
S.P.S.R. Nellore Dist.

పత్రికా ప్రకటన

పైన తెలుపబడిన వాదిపై కోర్టుయందు ప్రతివాదిపై ప్రామీసరీ నోటు బాకీ నిమిత్తంపై కోర్టులో దావా వేసియున్నారు. ఆ దావా 13-06-2023 తేదీ నాటికీ వాయిదా వేసియున్నారు. కావున 13-06-2023 తేదిన ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు ఎదుట ప్రత్యక్షంగా కానీ మీ తరపున న్యాయవాదీ ద్వారా గానీ హాజరు కావల్సి ఉంది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు. ఈ ప్రకటన కోర్టువారి ఉత్వర్వుల మేరకు జారీ చేయడమైనది.

ఇట్లు,
వాది తరపున న్యాయవాది
K. VENKATA KRISHNAIAH, B.A., B.L.,
ADVOCATE, GUDUR
CELL NO. 9440113977

Principal Junior Civil Judge Court Gudur
O.S. No. 308 / 2019
Gunapati Harendra Reddy .... Plaintiff
Vs
Badveli Rajendra Prathap ......Defendant
To
Badveli Rajendra Prathap, S/o Boli Reddy,
B. V. Nagar, Nellore City,
S.P.S.R. Nellore Dist.

పత్రికా ప్రకటన

పైన తెలుపబడిన వాదిపై కోర్టుయందు ప్రతివాదిపై ప్రామీసరీ నోటు బాకీ నిమిత్తంపై కోర్టులో దావా వేసియున్నారు. ఆ దావా 26-06-2023 తేదీ నాటికీ వాయిదా వేసియున్నారు. కావున 26-06-2023 తేదిన ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టు ఎదుట ప్రత్యక్షంగా కానీ మీ తరపున న్యాయవాదీ ద్వారా గానీ హాజరు కావల్సి ఉంది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించెదరు. ఈ ప్రకటన కోర్టువారి ఉత్వర్వుల మేరకు జారీ చేయడమైనది.

ఇట్లు,
వాది తరపున న్యాయవాది
K. VENKATA KRISHNAIAH, B.A., B.L.,
ADVOCATE, GUDUR
CELL NO. 9440113977